# దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా

# పోరాటాలు




సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ

**చౌటుప్పల్ నవభూమి :** దోపిడీ వర్గాలకు, బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగిస్తామని సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం చౌటుప్పల్‌లో సీపీఎం జిల్లా కమిటీ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ బూర్జువా పార్టీలని, బీజేపీ అత్యంత ప్రమాదకరమైన మతోన్మాద పార్టీగా పరిగణిస్తామన్నారు. బీజేపీని అడ్డుకోవడమే సీపీఎం లక్ష్యమని, పేద ప్రజలకు అండగా ఉం టామన్నారు. ప్రజా పోరాటాలతోనే పార్టీ బలపడుతుందని, ప్రత్యామ్నాయంగా ఎదుగుతామన్నారు. రాష్ట్ర మహాసభల్లో 42 అంశాలపై చర్చించామని, వీటిపై పోరాటాలకు సన్నద్ధమవుతున్నామని వివరించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో పెట్టాలని, ఈ విషయంలో కాంగ్రెస్ తప్పించుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాం గ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికా క తప్పదని హెచ్చరించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధుల కేటాయింపుల్లో విఫలమైన బీజేపీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు వెం టనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టలకు జాతీయ హోదాను కల్పించ లేదని, మూసీ ప్రక్షాళన ఊసే ఎత్త లేదని విమర్శించారు. పెట్టుబడిదారులను పెంచి పోషించేలా కేంద్ర బడ్జెట్ ఉందన్నారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు మాట్లాడు తూ, రామరాజ్యం పేరుతో చిలుకూరు బాలాజీ దేవాలయం పూజారిపై దాడి అమానుషమని ఖండించారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, పొట్ట శ్రీనివాస్, గోశిక కరుణాకర్, గంగదేవి సైదులు, దండ అరుణ్‌కుమార్, ఎ.రామేశ్వరీ, శారద, పల్లె మధు కృష్ణ, చీరిక సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అప్పు చేసి పప్పు కూడు



**కోదాడ, నవభూమి :** బడుగు, బలహీన వర్గాల పిల్లల కు విద్యను దగ్గర చే యాలనే తలంపుతో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభు త్వ పాఠశాలల్లో అమలుచేస్తోంది. ఈ పథకం అమలుకు ప్రభుత్వం ఏజెన్సీలను నియమించింది. అందుకు అవసరమైన బియ్యం మినహా ఇతర నిత్యావసర వస్తువులను కొనుగోలు చేసినందుకు ఏజెన్సీలకు ప్రభుత్వం నెలనెలా బిల్లులు చెల్లించాలి. కాగా, 1 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి సంబంధించి ప్రతీ నెల బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తుండగా, హైస్కూల్ పరిధిలో ఉండే 9, 10వ తరగతి విద్యార్థులకు చెందిన బిల్లులు మాత్రం ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో ఏజెన్సీల నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 580 ఏజెన్సీలు ఉన్నాయి. హైస్కూల్ విద్యార్థులకు ఒక్కొక్కరి కి ప్రభుత్వం రూ.10.67 చెల్లిస్తోంది. కాగా, 9, 10వ తరగతి విద్యార్థుల చెందిన బిల్లులు గత ఏడాది సెప్టెంబరు నుంచి ప్రభుత్వం బకాయి పడింది. ఈ మొత్తం సుమారు రూ.3,64,91,000 వరకు ఉంది. ఇప్పటికే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బిల్లులు రాకపోవడం, ఐదు నెలలుగా గౌరవ వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అప్పు చేసి విద్యార్థులకు వండి పెడుతున్నామని ఏజెన్సీ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 580 ఏజెన్సీలు ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 580 వరకు ఉన్నాయి.

# నవభూమి వరంగల్

అనుబంధం

13 ఫిబ్రవరి,2025 గురువారం పేజిలు:5

www.epaper.navabhoomi.in



## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన

# ఎమ్మెల్యే కడియం శ్రీహరి

◆ మాజీఉప ముఖ్యమంత్రి,స్టేషన్.ఘనపూర్ ఎమ్మెల్యే,కడియం శ్రీహరి



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 12** రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టభద్దత కల్పించడంతో పాటు షెడ్యూల్ కులాలను ఏబీసి కేట గిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశంలో ఏరాష్ట్ర ప్రభుత్వం ఎస్సీవర్గీకరణకు ముందుకు రాకపోయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి వర్గీకరణ అంశంపై ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు వర్గీకరణకు చట్టభద్దత కల్పించడానికి శాసన సభలో చర్చించి, షెడ్యూల్ కులాలకు ఏ.బీ.సి కేటగిరీలలో రిజర్వేషన్లు అమలు చేయడానికి కార్యాచరణ ప్రకటించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూన్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి మాదిగ, మాదిగ ఉప కులాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలను తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే కడియం.శ్రీహరి తెలిపారు



## మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలి

### భారత ఐక్య యువజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్ డిమాండ్



**కాటారం,ఫిబ్రవరి 12 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల సమయాలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో బీజేపీ పార్టీ అభ్యర్థులు తమ పార్టీ తిరిగి అధికారం లోకి వస్తే ప్రాథమిక పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచు తామని అనేక హామీలు,వాగ్దానాలు చేశారు.కానీ వారికి గతం మాదిరి గానే కేంద్ర ప్రభుత్వం ఒక వెయ్యి రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం మూడు వేల రూపాయలు కలిపి మొత్తం నాలుగు వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు.అదికూడా మూడు నెలల కొకసారి ఇస్తున్నారు.గ్రామాల్లో వ్యవసాయ పనులకు వెళ్లే మహిళలు రోజుకు 400/- రూపాయల నుండి 500/- రూపాయల వరకు అంటే నెలకు కనీసం 12000/- వేల రూపాయలు నుండి15000/- వేల రూపాయలు సంపాదిస్తున్నారు.కానీ పాఠశాలలలో పని చేసే మధ్యాహ్న భోజనము వండి విద్యార్థులకు వడ్డించే కార్మికులకు కనీసం పది వేల రూపాయల వేతనం ఇవ్వాలి.కానీ వారిని వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే కార్మిక వ్యతిరేక విధానాలను భారత ఐక్య యువజన సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నాడు.ఇప్పటి కైన వారి శ్రమను దృష్టి లో పెట్టుకొని ప్రతి నెలా పది వేల రూపాయలు వేతనాలు పెంచి అమలు చేయాలని లేని పక్షంలో వారి తరుపున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అక్కల బాపు యాదవ్ తో పాటు దయ్యం పోచయ్య ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు,గడ్డం సమ్మయ్య కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాట్ల కొరకు వ్యాపారస్తుల విరాళం

### మేం సైతం అంటూ 50,000/-రూపాయలు విరాళం అందించిన గారెపల్లి ధాన్యం కొనుగోలు వ్యాపారస్తులు

**కాటారం,ఫిబ్రవరి 12 నవభూమి ప్రతినిధి:**కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలో 60 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్న తరుణంలో గ్రామ పంచాయతీ అభివృద్ధిలో తమ వంతు బాధ్యతగా సీసీ కెమెరా ల కొరకు యాభై వేల రూపాయలను విరాళంగా ఇచ్చామని గారెపల్లి లోని ధాన్యం,పత్తి కొనుగోలు వ్యాపారస్తులు తెలిపారు.అధునాతన మైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కొరకు స్వచ్ఛందంగా వ్యాపారస్తులు అందరు కలిసి యాభై వేల రూపాయలను (50,000/-) విరాళంగా కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ కు బుధవారం రోజున అందజేసారు.ఈ కార్యక్రమంలో కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్,అనంతుల శ్రీనివాస్,మద్ది సూర్య నారాయణ,అల్లాడి ప్రకాష్,కటుకు శంకరయ్య, కీసర సుమన్ తదితరులు పాల్గొన్నారు.



### కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ను

# కలిసిన వరంగల్ ఎంపి

- రైల్వే స్టేషన్ సమీపంలోని 1ఎకరం భూమిని
- ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి కేటాయించాలి
- తక్షణమే స్పందించిన కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్
- రైల్వే జంక్షన్ను డివిజన్ ఏర్పాటు చేయాలి



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 12** కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం.కావ్య మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపి మాట్లాడుతూ,ఖాజీపేట ఆవరణలో నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం ఖాళీగా ఉన్నటువంటి ఎకరం భూమి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.విస్తృతమైన రైల్వే కనెక్షన్లలో కీలకమైన కాజీపేట జంక్షన్ ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులకు సేవలు అందిస్తుందన్నారు.ప్రయాణికులు రైలు ప్రయాణాల తర్వాత వారి గ్రామాలకు చేరుకోవడానికి ఆర్టీసీ బస్సులపై ఆధార పడతారని,ఇక్కడ నూతన బస్టాండ్ను ఏర్పాటు చేస్తే వ్యాపారవేత్తలు, ఉద్యోగులు, విద్యార్థులు చిన్న తరహా పరిశ్రమల వారి రోజువారీ ప్రయాణానికి చాలా ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు.ఇటీవల వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు,ఏడీఆర్ఎం, జిల్లా కలెక్టర్, మున్సిపల్ శాఖ అధికారులు,ఆర్టీసీ రీజనల్ మేనేజర్తో కలిసి కాజీపేట రైల్వేస్టేషన్ సమీపంలో ఖాళీగా ఉన్న రైల్వే భూమిని గుర్తించడం జరిగిందని తెలిపారు.కాజీపేటలో బస్ స్టేషన్ నిర్మాణానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. కాజీపేట బస్టాండ్ నిర్మాణానికి కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న ఒక ఏకర%శీ% రైల్వే భూమిని టీఎస్ఆర్టీసీకి కేటా యించాలని ఈసందర్భంగా విజ్ఞప్తి చేసినట్లు ఎంపి తెలిపారు.కొత్తగా ప్రతిపాదించిన నష్కల్ నుండి చింతలపల్లి, హసన్పర్తిగూడ్స్ లైన్ నిర్మాణంపై పునరాలోచించాలని కోరారు.ఈకొత్త లైన్ నిర్మాణం చేపడితే రైతులు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు.సౌత్ సెంట్రల్ రైల్వేకు ముఖ ద్వారంగా ఉన్న కాజీపేట రైల్వే జంక్షన్ను రైల్వే డివిజన్గా అప్ గ్రేడ్ చేయాలని ఎంపీ డా. కడియం కావ్య కోరారు. రైల్వే డివిజన్ ఏర్పాటుతో వ్యాపార వర్గాలకు మాత్రమే కాకుండా, కాజీపేటలో డివిజనల్ ప్రధాన కార్యాలయంగా ఉన్న ఈప్రాంతంలోని రైల్వే ఉద్యోగులందరికీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈసందర్భంగా పైఅంశలపై కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ దృష్టికి తీసుకు రాగానే తక్షణమే స్పందించిన చైర్మన్ సౌత్ సెంట్రల్ జిఎంతో ఫోన్లో మాట్లాడి కాజీపేట రైల్వే బస్టాండ్ నిర్మాణ దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్ సానుకూలంగా స్పందించడం పట్ల ఎంపీ హర్షాన్ని వ్యక్తం చేస్తూ కాజీపేట ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం వేగవంతంగా అవుతుందని విశ్వాసం కలిగిందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య వివరించారు.

### ఆత్మ విశ్వాసంతో

# విజయానికి తొలి మెట్టు

### మోటివేషనల్ వక్త లయన్ ఏ.కోటిరెడ్డి

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 12** విద్యార్థులలో ఆత్మవిశ్వాసంతో దృఢంగా ఉంటే విజయం వారి స్వంతం అవుతుందని ప్రముఖ మోటివేటర్ ఉపన్యాసకులు లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లాగవర్నర్ లయన్ అన్నపరెడ్డి కోటిరెడ్డి అన్నారు.స్థానిక లయన్స్ క్లబ్ల సంయుక్త ఆధ్వర్యంలో9,10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వ హించిన విద్యా సదస్సులో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. లయన్స్ క్లబ్ జనగామ స్వర్ణోత్సవ అధ్యక్షుకు లయన్ వై. సంజీవరెడ్డి అధ్యక్షతన సాయిరాం కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఈసమావేశంలో వివిధ పాఠశాలల నుంచి వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఆయన విద్యార్థులతో ముఖాముఖిగామాట్లాడుతూ, వారికి ఉపయుక్తంగా ఉండే అనేక విషయాలను ఆసక్తికరంగా బోధించారు. ఎవరైన కోరిక మేరకు లక్ష్య నిర్దేశం చేసుకొని తదనుగుణంగా శ్రమిస్తే ఫలితంసుసాధ్యమే అని అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలు సాధించాలనే సంకల్పం సాధించాలంటే సెల్ఫోన్ చాటింగ్, సినిమాలు చూడడం, క్రికెట్ ఆడడం, కేబుల్ టీవీకి హత్తుకోవడం లాంటి నాలుగు సి లు మానాలని అన్నారు తద్వారా వారిలో డిజైర్, డిసిప్లిన్, డైరెక్షన్, డిటర్మినేషన్, డెడికేషన్ లాంటి అయిదు డితో కూడిన మంచి స్వభావాలు అబ్బీ ఎనర్జీ, ఎఫెక్టెన్స్, ఎఫిసియేన్సీ పెరిగి ఆనందంగా ఉండగలరన్నారు. ఈకార్య క్రమం మూల సూత్రధారి పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రస్తుతం విద్యార్థులకు అవసర సమయంలో ఈ కార్యక్రమం నిర్వహించుటకు అంగీకారం తెలిపిన క్లబ్ల సారథులను అభినందించారు స్థానిక లయన్స్ క్లబ్లు జనగామ, ఆబాద్, మిలీనియం, సూర్య, శ్రీసాయి, బి బాయ్స్, కింగ్స్ క్లబ్లు నిర్వహించిన ఈసదస్సులో ఏకశిల పబ్లిక్, ఫౌండేషన్, శ్రీఆరోబిండో, గౌతమి మోడల్,గీతాంజలి,సేజ్, నారాయణ, సెయింట్ మేరీ తదితర పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రధాన వక్త లయన్ కోటిరెడ్డినీ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ డా.డి. లవకుమార్ రెడ్డి పరిచయం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ లు కలువల భాస్కర్ రెడ్డి, చందుపట్ల రవీందర్రెడ్డి, జోన్ చైర్మన్లు శ్రీభాష్యం రఘు, పజ్జూరి జయహరి,జిల్లా అదనపు కార్యదర్శిలు క్రిష్ణ జీవన్ బజాజ్, శ్రీరాం శ్రీనివాస్,మిలీనియం అధ్యక్షుడు నర్సయ్య, సూర్య క్లబ్ అధ్యక్షుడు నల్ల యాదగిరి, ఆబాద్ అధ్యక్షుడు డా. పి.నాగేశ్వర రావు,బి బాయ్స్ అధ్యక్షుడు డా. డి. శివశంకర్ రావు, కింగ్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ వి. రంజిత్ కుమార్, శ్రీ సాయి అధ్యక్షుడు జి. రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు చంద్రగిరి ప్రసాద్, అల్లాడి ప్రభాకర్ రావు, సి. ఉపేందర్ రెడ్డి, ఇ. ప్రభాకర్ రెడ్డి, టి. వెంకట నారాయణ, టి . కృష్ణా రెడ్డి, కె. ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# గురువారం సీజ్ చేయబడిన వాహనాల బహిరంగ వేలం



**మహబూబాబాద్ ఫిబ్రవరి 12, నవభూమి:** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, గూడూరు వద్ద వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన వాహనాల బహిరంగ వేలం ఫిబ్రవరి 13, 2025 (గురువారం) రోజున మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో నిర్వహించబడుతుంది. ఈ వేలంలో నల్ల బెల్లం, నాటు సారాయి రవాణా వంటి కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. వేలంలో పాల్గొనదలచిన వారు గూడూరు ఎక్సైజ్ స్టేషన్ వద్ద ఉంచిన వాహనాలను చూసి, బహిరంగ వేలంలో పాల్గొనవచ్చు. వేలంలో పాల్గొనదలచిన వారు ద్విచక్ర వాహనాలకు ?20,000/- (ఈఎండీ)ను గురువారం ఉదయం 10 గంటల లోపు చెల్లించి, వేలంలో పాల్గొనాలని ఎక్సైజ్ అధికారులు సూచించారు.

# ప్రమాదకరంగా మారిన ఎండిన చెట్టు

## తక్షణమే తొలగించాలని ప్రయాణికుల విజ్ఞప్తి



**మహాముత్తారం ఫిబ్రవరి12 నవభూమి:** మహాముత్తారం మండలంలోని కొర్లకుంట దొబ్బలపాడు గ్రామాల మధ్య మెయిన్ రోడ్డు పక్కన మూల మలుపు వద్ద ఎండిన చెట్టు ప్రమాదకరంగా మారింది. కాటారం టు మేడారం హైవే రహదారిపై ఉన్న ఈ మ్రాను ప్రయాణికులకు భయాందోళనను కలిగిస్తుంది. ఎప్పుడు రాలి ఎవరి మీద పడుతుందోనని ప్రయాణికులు భయపడు తున్నారు. తక్షణమే గ్రామపంచాయతీ అధికారి లేదా మండల ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు పక్కన ఎండిన చెట్టును తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం

## హర్షం వ్యక్తం చేస్తున్న కర్కాల రైతులు

**తొర్రూరు, నవభూమి :** మండలంలోని కర్కాల గ్రామ రైతులు నీటి లేమితో తీవ్రంగా ఇబ్బంది పడుతూ, పాలేరు(బయ్యన్న)వాగులో నీరు లేక పంటలు ఎండిపోతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కర్కాల రైతులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావు తక్షణమే కర్కాల గ్రామానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. పొలాలను, పాలేరు(బయ్యన్న) వాగును సందర్శించిన ఆయన అధికారులతో చర్చించి వెంటనే వాగులోకి నీటిని విడుదల చేయించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో రైతుల కళ్ళలో ఆనందం నెలకొంది. కృతజ్ఞతగా రైతులు ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హయాంలో (బయ్యన్న) వాగుపై మూడు డ్యామ్‌లు నిర్మించడంతో గత పదేళ్లుగా నీటి సమస్య లేకుండా పంటలు సాగు చేసుకున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాగులో నీటిని విడుదల చేయకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## ప్రజలకు తాగునీటి

# కొరత లేకుండా చూడాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి





**తొర్రూరు, నవభూమి :** రాబోయే వేసవికాలంలో తొర్రూరు మున్సిపాలిటీ ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు పట్టణంలోని హరిపిరాల రోడ్డులో ఉన్న మంచినీటి బావి, తొర్రూరు పెద్ద చెరువు వద్ద ఉన్న మంచినీటి బావులను సందర్శించి తాగునీటి వనరుల స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తొర్రూర్ మున్సిపాలిటీ ప్రాంత ప్రజలు వేసవికాలంలో తాగునీటి కొరతకు గురికాకూడదనే లక్ష్యంతో ముందుగా చర్యలు తీసుకుంటున్నామని నీటి వనరుల సంరక్షణ మెరుగైన నిర్వహణ సరైన సరాపర కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అవసరమైతే మరిన్ని తాగునీటి వనరులను అభివృద్ధి చేయాలని నీటి సరాఫరాను సమర్థవంతంగా నిర్వహించాలని,వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా, నీటి నిల్వ తగ్గకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యుడు నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్,ధరావత్ సోమన్న, దొంగరి శంకర్, కిషన్ యాదవ్, మహమ్మద్ జలీల్, అలువాల సోమయ్య, ముద్దసాని సురేష్, వెంకన్న యాదవ్, రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్, చీదిరాల రవి, ప్రవీణ్ నాయక్, రమేష్ నాయక్, అల్లం చిన్న కొట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నిర్వహించిన న్యాయ విజ్ఞాన


# సదస్సులో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి


సీనియర్ సివిల్ జడ్జి, సి.విక్రమ్

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 12** మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుక బడిన తరగతుల వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు బుధవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క విద్యార్థికి రాజ్యాంగము కల్పించిన హక్కులను తెలుసుకొని ఉండాలన్నారు .సుప్రీంకోర్టు ఆహక్కులను పరిరక్షిస్తూ ఉంటుందని, చదువుకోవటం ఒక హక్కుని తెలిపారు. ప్రతి వ్యక్తి,ఎదుగుదలతో అన్ని విషయాలలో పాల్గొనటం ఇలాంటివి ప్రతిదీ రాజ్యాంగంలో రాతపూర్వకముగా పొందు పరిచారన్నారు. మగవారికి వివాహ%శీ% చేసుకోడానికి వయసు 21 సంవత్సరాలు, ఆడవారికి 18 సంవత్సరాలు నిండి ఉండాలని తెలుపుతూ అని చట్టాలను రూపొందించారన్నారు. అలాగే హ్యూమన్ ట్రాఫికింగ్ గురించివిద్యార్థులకువివరించారు బయట తెలియని వ్యక్తులతో ఎక్కువగా మాట్లాడరాదని. వారేమి ఇచ్చిన తీసుకో రాదని అన్నారు. ఎక్కువ సమయం విద్య పైనే శ్రద్ధ ఉంచాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటుందన్నారు ఎప్పుడు పిల్లలకు స్నేహభావంతోటే మెలుగుతుందని అన్నారు .జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ 2024లో చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ అనే స్కీముతో పిల్లలకు , విద్యార్థులకు ఫ్రెండ్లీగా ఉండాలనే భావనతో ఈ స్కీమును మొదలుపెట్టడం జరిగినదని తెలిపారు. అలాగే స్కూల్ ఆవరణలో ఒక కంప్లైంట్ బాక్సు పెట్టడం జరుగుతున్నదని దాంట్లో ఏమైనా సమస్యలు%శీ%టే ఆబాక్స్ లో వేయగలరని తెలియజేశారు. చివరగా చదువు ఎంత ముఖ్యమైనతో ఆటలు, వ్యాయామము కూడా అంతే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి చంద్రమౌళి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ ఎం రవీంద్ర, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 12** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ ఆద్వర్యంలో శాతపురం దుబ్బాతండా గ్రామ మాజీ సర్పంచ్ భూక్యా యాకుబ్ తో పాటు 10 మంది కాంగ్రెస్ నాయకులు బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, మహేందర్ నాయక్, పాల్గొన్నారు.



# నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడలు

**తొర్రూరు-నవభూమి :** యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, సూపరిండెంట్ దేవిలాల్ ఆదేశాల మేరకు ఇటీవల నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్థాయి క్రీడల్లో విజేతలైన క్రీడాకారులకు జిల్లా స్థాయి క్రీడలు నిర్వహించుటకు అవకాశం ఉన్నట్లు నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ తెలిపారు. ఈ క్రీడలు ఈనెల 15,16 తేదీలలో నిర్వహించబడునున్నట్లు తెలిపారు. ఈ జిల్లా స్థాయి క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో అవకాశం కల్పిస్తూ సర్టిఫికెట్స్, మెడల్స్, మెమెంటోస్ అందించడం జరుగుతుందన్నారు.

# ఇసుకకు అనుమతి ఇవ్వాలని డిమాండ్

### మండల గిరిజన సంఘం అధ్యక్షుడు హట్కర్ దేవి సింగ్



**మహాముత్తారం ఫిబ్రవరి12 నవభూమి:** తెలంగాణ ప్రభుత్వం గృహ అవసరాల కొరకు ఉచితంగా ఇసుక తీసుకెళ్లడానికి అనుమతులు ఇస్తామని చెప్పినప్పటికీ మహాముత్తారం మండలంలో మాత్రం అధికారులు ఇసుకకు అనుమతి ఇస్తలేరని మహాముత్తారం మండల గిరిజన సంఘం అధ్యక్షుడు హట్కర్ దేవి సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఇసుకను గ్రామస్తులు వాడుకోవడానికి ప్రభుత్వ అధికారులు అడ్డుపడుతున్నారని అది సరైనది పద్ధతి కాదన్నారు. మారుమూల గ్రామాల్లో గృహ అవసరాల కొరకు వాడే ఇసుకకు అధికారులు అనుమతి ఇవ్వాలని దేవి సింగ్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

### పాలకుర్తి ఎమ్మెల్యే,మామిడాల.యశస్విని రెడ్డి



**పాలకుర్తి .నవభూమి.ఫిబ్రవరి 12** పాలకుర్తి మండలంలోని తొర్రురు (జే) గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంతో పాటు కొమరవెల్లి మల్లన్న స్వామిలను బుధవారం ఎమ్మెల్యే మామిడాల.యశస్విని రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలను చేశారు ప్రజలకు అభివృద్ధి, శాంతి, సమృద్ధి కోసం స్వామి ఆశీర్వాదాలనుతీసుకున్నారు.నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. దైవానుగ్రహంతో నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ప్రార్థించారు..అనంతరం అదే గ్రామంలో కొమరవెల్లి మల్లన్న పట్నానికి వెళ్లి మల్లన్న స్వామి వారిని దర్శించు కున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి ఆశీర్వచనం అందజేసి, ప్రసాదం ఇచ్చారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,భక్తి, భవితవ్యాన్ని మార్చగల గొప్ప శక్తి. ఇలాంటి పవిత్రమైన వేడుకల్లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కృపతో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నామని అన్నారు..కొమరవెల్లి మల్లన్న స్వామివారి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుభిక్షంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే హాజరవడంతో భక్తులలో ఆనందం నెలకొన్నది. ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, భక్తులు ఎమ్మెల్యేను గౌరవించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలతో కలిసి మెలిసి ఉండే నాయకురాలైన ఎమ్మెల్యే స్వయంగా వచ్చి స్వామివారి దర్శనాన్ని చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని భక్తులు తెలిపారు.ఈకార్యక్రమం ద్వారా పాలకుర్తి ఎమ్మెల్యే ప్రజలు మతపరమైన, సాంస్కృతిక విశ్వాసాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మరోసారి నిరూపించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అంకిత భావంతో పని చేస్తామన్న ఎమ్మెల్యే ప్రజలకు హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# సరోత్తమ్ రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### భాజపా జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 12** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, కన్వీనర్ పూసల శ్రీమాన్ అధ్యక్షతన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు బుధవారం ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సౌడ రమేష్ మాట్లాడుతూ..సర్వోత్తమ్ రెడ్డి అనేక ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించారని,పెండింగ్లో ఉన్న డిఏలను ఇప్పించారని,ఇక మీదట కూడా ఆయనను ఎమ్మెల్సీగా గెలిపించి మండలికి పంపిస్తే మరింత ఉద్యమించి ఉపాధ్యాయుల పక్షాన పోరాడుతారని,వారి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి,ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ప్రబారి శోభన, బోయిన శివరాజ్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్,దేవర ఎల్లయ్య,రంగు రాము గౌడ్,రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి,నియోజకవర్గ కో కన్వీనర్ కోటేశ్వర్,జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న, జిల్లా అధికార ప్రతినిధులు కడుదుల నిరంజన్ రెడ్డి,చింత సృజన్,వరంగల్ జిల్లా ప్రచార కార్యదర్శి రవి,సీనియర్ నాయకులు వాసు యాదవ్, కమ్మగాని శ్రీకాంత్,పాలకుర్తి మండల అధ్యక్షుడు మారం రవికుమార్,కోడకండ్ల ,రాయపర్తి ,తొర్రూరు రూరల్,మున్సిపాలిటీ, దేవరుప్పుల మండలాల అధ్యక్షులు ఉపేందర్ ,అనిల్ ,గట్టు రాంబాబు ,పైండ్ల రాజేష్, పెద్దగోని రాజు, జిల్లా కౌన్సిల్ సభ్య లు పల్లె కుమార్, సంపత్ ,పాలకుర్తి టౌన్ ప్రెసిడెంట్ సబ్బ సంతోష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రామారావు, నాయకులు బొచ్చు సురేష్, ధరావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తల కొరివి పెట్టిన చిన్నారి నాన్నలే అంటూ చిన్నారి అర్థనాదాలు

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 12** జిల్లాలోని పాలకుర్తి మండలం లక్ష్మీ నారాయణ పురం గ్రామానికి చెందిన తూడి నాగన్న (30) అనే నిరుపేద కుటుంబానికి చెందిన దళిత యువకుడు గత కొంత కాలంగా ఎముకల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళ వారం మృతి చెందాడు.అభం శుభం తెలియని తన కూతురు రితీక (5) నాన్న లే నాన్నా అంటూ చేసిన ఆర్తనాదాలు గ్రామస్తులను శోక సంద్రంలో ముంచేసాయి.స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు డప్పు మోతల తో కడసారి కన్నీటి వీడ్కోలు పలికారు. కూతురు రితీక నాగన్న చితికి నిప్పు పెట్టి తెలియని అమాయకత్వంతో నాన్నా లేచి రా అంటూ పిలువడంతో గ్రామస్తులంతా కన్నీటి పర్యంతం అయ్యారు. మృతునికి భార్య సోనియా ఉన్నారు.



# వరంగల్‌లో గార్ల యశస్విని హాస్పిటల్ ప్రారంభం



**మహబూబాబాద్ ఫిబ్రవరి 12, నవభూమి:** ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ చైతన్య దంపతులు ఏర్పాటు చేసిన గార్ల యశస్విని హాస్పిటల్ ను ఈరోజు వరంగల్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్, వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని హాస్పిటల్‌ను ప్రారంభించి, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు హాస్పిటల్ సేవలపై అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, గార్ల యశస్విని హాస్పిటల్ ప్రాంత ప్రజలకు సదుపాయాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలను అందించబోతుందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి మెరుగైన వైద్యసంస్థలు అవసరమని పేర్కొన్నారు.హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు, ఇతర గౌరవ అతిథులు పాల్గొన్నారు.

# మునిగొండ సోమక్క కుటుంబాన్ని పరామర్శించిన జంగా రాఘవ రెడ్డి

### తెలంగాణ రాష్ట్ర అయిల్ పెడ్ కార్పొరేషన్ చైర్మెన్, జంగా.రాఘవ రెడ్డి



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 12** జిల్లాలోని దేవరుప్పుల మండలంలో పెద్దమడూర్ గ్రామ కాంగ్రెస్పార్టీ నాయకుడు మునిగొండ పరుషరాములు తల్లి సోమక్క ఇటీవల మరణించగా బుధవారం వారి చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా.రాఘవ రెడ్డి పూల మాలలతో నివాళులర్పించారు.అనంతర%శీ% కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసినారు.ఈకార్య క్రమంలో దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి నరసింహ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజననాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బర్డ్‌ఫ్లూపై అప్రమత్తం

**నల్లగొండ, నవభూమి :** నిజామాబాద్, కామారెడ్డి, ఖమ్మం జిల్లాల్లో కొద్ది రోజుల క్రితం కోళ్లు మృత్యువాత పడగా, అందుకు బర్డ్‌ఫ్లూ కారణం కాదని రాష్ట్ర పశుసంవర్ధకశాఖతో పాటు ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లాతో పాటు ఉభయ గోదావరి, పలు జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ నిర్ధారణ కావడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. బర్డ్‌ఫ్లూతో ఏపీలో కోళ్లు మృతిచెందాయని తెలిసిన వెంటనే ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు కోదాడ, వాడపల్లి, నాగార్జునసాగర్‌లో మూడు చెక్‌పోస్టులను అధికారులు ఏర్పాటు చేశారు. ఏపీ నుంచి కోళ్లు సరఫరా చేసే వాహనాలను ఈ చెక్‌పోస్టుల వద్ద నిలిపి ఆ రాష్ట్రానికి తిప్పి పంపిస్తున్నారు. కోళ్లకు బర్డ్‌ఫ్లూ ముంచుకొస్తుండటంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పశుసంవర్ధకశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. అధికారులు కోళ్ల ఫాములను ముమ్మరంగా తనిఖీచేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లాలో కోళ్లు మృతిచెందినట్టు అధికారికంగా ప్రకటన లేదు. యాదాద్రి, సూర్యాపేట జిల్లాలో అత్యధికంగా కోళ్ల ఫాములు ఉండగా నల్లగొండ ఆ తరువాత స్థానంలో ఉంది. సుమారు 80లక్షల కోళ్లు ఉమ్మడి జిల్లా పరిధిలో పెరుగుతున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టళ్లలో మూడు నెలల పాటు కోడి మాంసంతో పాటు కోడి గుడ్లను తినకుండా ఉండాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చినట్టు తెలిసింది.

## రిటైర్మెంట్‌కు దగ్గరఉన్న ఉద్యోగులను ఎన్నికల విధుల నుండి మినహాయించాలి:టిపిటిఎఫ్





**మహబూబాబాద్ ఫిబ్రవరి 12, నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా ఆరు నెలలలోపు ఉద్యోగ విరమణ పొందనున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, అంగ వైకల్యం గల వారికి ఎన్నికల విధుల నుండి మినహించాలని కోరుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ, మహబూబాబాద్ జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు సిబ్బందిని నియమిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులకు సీనియార్టీ ప్రాతిపదికన ఎన్నికల విధులు కేటాయించాలని, కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు 2025- ఆగస్టు లోపు ఉద్యోగ విరమణ పొందే ఉద్యోగ, ఉపాధ్యాయులను,అదేవిధంగా ఎవరికైతే ఎన్నికల విధులనుండి మినహాయింపు అవసరమో వారందరకీ మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా బాధ్యులు చీకటి ఉపేందర్, రాచకొండ ఉపేందర్, వివిధ మండలాల బాధ్యులు ఎస్ రామలింగారెడ్డి, తీగల రమేష్, ఓదెల శివకుమార్, గుగులోత్ బాలాజీ, చిందం శ్రీనివాస్, బి ప్రకాష్, సోమ రవి, ఎం మధుసూదన్ రావు జి ప్రకాశం,దబ్బా నరేష్, జిలకర శ్రీనివాస్, ఎండి ఉస్మాన్, ఎస్ నాగేశ్వరరావు, ది జబర్లాల్, బి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో ప్రమాద బాధితులను పరామర్శించిన దుద్దిల్ల శ్రీనుబాబు

**కాటారం,ఫిబ్రవరి 12 నవభూమి ప్రతినిధి:** హన్మకొండ జిల్లా కేంద్రంలో గల చక్రవర్తి హాస్పిటల్ లో పలు ప్రమాదాల బారిన పడిన బాధితులను తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు మంగళవారం రోజున రాత్రి పరామర్శించి ఓదార్చారు.వివరాల్లోకి వెళితే కాటారం మండలం విలాసాగర్ గ్రామ మాజీ సర్పంచ్ అందె సత్యనారాయణ రెండు రోజుల క్రితం క్రిమి సంహారక మందు సేవించి అనారోగ్యంతో ఆసుపత్రి లో చేరగా శ్రీను బాబు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి,కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని నింపాడు.అలాగే మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరాడు.అనంతరం అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దన్వాద గ్రామానికి చెందిన బోనాల ఉపేందర్ ను పరామర్శించారు.యూత్ కాంగ్రెస్ నాయకుడు వినోద్ మామ అయిన కొండగోర్ల మల్లయ్య రోడ్ ప్రమాదానికి గురి కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్తుతలను తెలుసుకుని మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరాడు.ఈ కార్యక్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## మహబూబాబాద్‌లో మీ సేవా కేంద్రాల పనితీరుపై సమీక్ష





**మహబూబాబాద్, ఫిబ్రవరి 12, నవభూమి:** జిల్లాలోని మీ సేవా కేంద్రాల పనితీరు పై బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిధిలోని మీ సేవా నిర్వాహకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మీ సేవా కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా సేవలు అందించాలని, ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.పెన్షన్లకు సంబంధించిన సర్వీస్ (యూడీఐడీ) గురించి డీపీఎం పెన్షన్లు (డీఆర్‌డీఏ) శంకర్, డీఎం టీజీటీఎస్ రఘుపతి, టీఎస్ ఆన్‌లైన్ దుర్గం రాకేష్ మీ సేవా నిర్వాహకులకు శిక్షణ ఇచ్చారు.మీ సేవా టెక్నికల్ సమస్యలు, సేవలపై చర్చించేందుకు ప్రతి నెల సమావేశం నిర్వహిస్తామని, ప్రతి నిర్వాహకుడు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్, జిల్లాలోని మీ సేవా నిర్వాహకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**కాటారం,ఫిబ్రవరి 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి లో గల బిఎల్‌ఎం గార్డెన్ లో మంగళవారం రోజున జరిగిన సుధేష్ణ - మహేష్ ల వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశాడు.ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యేతో పాటుగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కు రాకేష్,జోడు శ్రీనివాస్,రామిల్ల కిరణ్,తోట జనార్దన్,పంతకాని సడువలి,గాలి సడువలి,మేడిగడ్డ దుర్గారావు,గంట సమ్మయ్య,ఉప్పు సంతోష్,గుర్రాల నర్సింహులు, ఊరగొండ లింగయ్య శ్రీరాముల రజినీకాంత్,జాడి శ్రీశైలం,ఎల కిష్టయ్య,రాము తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**మహబూబాబాద్ ఫిబ్రవరి 12, నవభూమి:** నర్సింహుల పేట మండలంలోని రామన్న గూడెం గ్రామానికి చెందిన దుండి ఉప్పలయ్య (38) చేపల వేటకు వెళ్లి విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడు.సమాచారం ప్రకారం, ఉప్పలయ్య ఆకేరు వాగు వద్ద చేపల వేట చేస్తుండగా విద్యుత్ తీగల స్పర్శకు గురయ్యాడు. దీంతో తీవ్రంగా గాయపడిన ఆయన సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్





**కాటారం,ఫిబ్రవరి 12 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని పలు గ్రామాలలో ఇటీవల కాలం లో పలు ప్రమాదాలకు గురై చికిత్స పొందుతున్న కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ బుధవారం రోజున పరామర్శించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.వివరాల్లోకి వెళితే కాటారం మండలం బయ్యారం గ్రామంలో పసుల సమ్మయ్య మరణించగ వారి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అలాగే గారెపల్లి గ్రామంలో కడారి దుర్గయ్య , అక్కపాక మణెమ్మ లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కాటారం మండలం సబ్ స్టేషన్ పల్లి కి చెందిన తోట రవి ఇటీవల గారెపల్లి ప్రధాన చౌరస్తాలో ఇసుక లారీ ఢీకొని ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోగా వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ధైర్యంగా ఉండాలని మనోధైర్యం చెప్పి,అండగా ఉంటామని భరోసాను ఇచ్చి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ పరామర్శలో ఆయన వెంట మండల బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకుడు జక్కు రాకేశ్,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామిల్ల కిరణ్,తోట జనార్దన్, పంతకాని సడువలి,గాలి సడువలి,మేడిగడ్డ దుర్గారావు,అక్కపాక మల్లయ్య,గంట సమ్మయ్య, ఉప్పు సంతోష్, గుర్రాల నర్సింహులు,ఊరగొండ లింగయ్య,శ్రీరాముల రజినీకాంత్,తదితరులు పాల్గొన్నారు.



